### నేడు తూంకుంట, లక్ష్మాపూర్ గ్రామాల్లో టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పర్యటన

**శామీర్‌పేట, జూన్ 22, ప్రభాతవార్త :** తూంకుంట మున్సిపాల్టీలో, మూడుచింతలపల్లి మండలం లక్ష్మాపూర్ గ్రామంలో మల్కాజ్‌గిరి ఎంపి, టిపిసిసి అధ్యక్షులు ఎ.రేవంత్‌రెడ్డి శుక్రవారం మధ్యాహ్నం పర్యటిస్తున్నట్లు తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి తెలిపారు. శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని మొగుళ్ల వెంకట్‌రెడ్డి పంక్షన్‌హాల్‌లో తెలంగాణ ఉద్యమకారుడు,ఇటీవల బిఆర్‌ఎస్‌కు రాజీనామా చేసిన చిర్రబోయిన రాంచందర్‌యాదవ్‌తో పాటు పలువురు నాయకులు టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ఆయన తెలిపారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని ఆయన కోరారు. ఆ తరువాత అదే విధంగ మూడుచింతలపల్లి మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలో టిపిసిసి అధ్యక్షులు ఎ.రేవంత్‌రెడ్డి పర్యటించి కాంగ్రెస్ నాయకులు ఆర్థికంగ చేయూత నందించి ఇళ్లను నిర్మించి పూర్తి చేసినందున కుమ్మరి ఎల్లవ్వ నూతన ఇంటి గృహప్రవేశ ప్రారంభోత్సవంను రేవంత్‌రెడ్డి చేస్తారని ఆయన తెలిపారు. తూంకుంట లో మధ్యాహ్నం 2గంటలకు, లక్ష్మాపూర్ గ్రామంలో మధ్యాహ్నం 3.30గంటలకు టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పాల్గొంటారని మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి తెలిపారు. ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు కూడ టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి రాక కోసం ఏర్పాట్లు చేస్తున్నారు



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజాధనం లూటీ

**-మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్**



సీఎం దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**వికారాబాద్,జూన్ 22, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజాధనాన్ని లూటీ చేస్తుందని మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ ప్రభుత్వంపై మండిపడ్డారు. గురువారం రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన నిరసన కార్యక్రమాల్లో భాగంగా వికారాబాద్ పట్టణంలో ర్యాలీ నిర్వహించి సీఎం పది తలల దిష్టిబొమ్మను దగ్ధం చేసి, ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ప్రసాద్‌కుమార్ మాట్లాడుతూ. ఉత్సవాల పేరుతో ప్రభుత్వ ధనాన్ని ఖర్చు చేసి పార్టీ ప్రచారానికి ఉపయోగపడే విధంగా కార్యక్రమాలు చేపట్టారని విమర్శించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఓటమి భయం పట్టుకుందని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలం పుంజుకుందని ఆయన తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లో కేసీఆర్ ఎన్ని కుట్రలు చేసినా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వి.సత్యనారాయణ, కిషన్‌నాయక్, రత్నారెడ్డి, సుధాకర్ రెడ్డి, అయ్యూబ్ అన్సారీ, కమల్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, రవీందర్, శంకర్ యాదవ్, రఘుపతి రెడ్డి, కౌన్సిలర్లు మురళి, వేణుగోపాల్ రెడ్డి, నాయకులు రెడ్యానాయక్, అసిఫ్, శ్రీనివాస్ ముదిరాజ్, వెంకట్ రెడ్డి, దుద్యాల.లక్ష్మణ్, అనంతయ్య, కిష్టారెడ్డి, యాదయ్య, ప్రమోద్, హాజీ పాషా, అబ్రహం, రాములు, పరుశరామ్ నాయక్, రమేష్, ఆనంద్, ఖాలిద్, బంధయ్య, యాదగిరి, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

**కడ్తాల్ మండలంలో...**

**కడ్తాల్,జూన్ 22 ప్రభాతవార్త :** బిఆర్‌ఎస్ కెసిఆర్ ప్రభుత్వం గత తొమ్మిది సంవత్సరాలుగా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పేరుతో బిఆర్‌ఎస్ పార్టీ ప్రభుత్వం నిధులను వెచ్చిస్తూ పార్టీ ప్రచార కార్యక్రమాలు చేపట్టడాన్ని నిరసిస్తూ కడ్తాల్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిచ్యానాయక్ ఆధ్వర్యంలో కెసిఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల పేరుతో అధికార పార్టీ రాష్ట్ర ప్రజలకు అబద్ధాలు చెబుతూ మోసగిస్తుందని అన్నారు. ఈ క్రమంలో అధికార పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన నాటినుండి నేటి వరకు ప్రజలకు వచ్చిన హామీలు నెరవేరనచడంలో విఫలమైందంటూ విమర్శించారు. ప్రభుత్వం ఏర్పడ్డనాటి నుండి నేటివరకు ఎన్నికల సమయంలో వారు ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటైనా అమలైందా అని ప్రశ్నించారు. దళితులకు మూడెకరాల భూమి, రైతులకు లక్షల రూపాయల రుణమాఫీ, మైనార్టీలకు, గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్, ప్రతి సంవత్సరం అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూంలు, నిరుద్యోగభృతి, ఫీజ్ రియాంబర్స్‌మెంట్, కెజి నుండి పిజి నిర్బంధ విద్య, పోడు భూముల పట్టాలు, ఇంటికో ఉద్యోగం ఇస్తానన్న హామీలలో ఏ ఒక్కటి నెరవేర్చలేదంటూ పలు హామీలను గుర్తు చేశారు. దశాబ్ది ఉత్సవాల పేరుతో రాష్ట్ర ప్రజలను తప్పుదారి పట్టించడం ప్రజలంతా గమనిస్తున్నారని అన్నారు. అధికార పార్టీ పూర్తిగా పోలీసులను ఆడుకుంటూ ప్రశ్నించే ప్రతిపక్షాల గొంతును నొక్కాలని చూస్తుందని ఆరోపించారు .రాబోయే ఎన్నికల్లో రాహుల్‌గాంధి, రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి ఒక్కరి సమస్యలను పరిష్కారం చేస్తామని ప్రజలందరికి హామీ ఇస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి బిక్యానాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ, ఎంపిటిసి అద్దాల రాములు, సింగిల్ విండో డైరెక్టర్ చెగురి వెంకటేష్, కో ఆప్షన్ సభ్యులు జంగీర్‌బాబా, యూత్ కాంగ్రెస్ మండల, గ్రామ అధ్యక్షులు హీరాసింగ్, భానుకిరణ్, నాయకులు లక్ష్మయ్య, మల్లయ్య, శేఖర్, యాదయ్య, శ్రీను, బాలరాజ్, క్యామ రాజేష్, ఇమ్రాన్‌బాబా, ఎర్రోళ్ల శ్రీకాంత్, తులసిరామ్, బొసు రవి, టిల్లు, సత్యం, నర్సింహ, మోతిలాల్, మహేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సూర్య చంద్రులు ఉన్నంతవరకు అమరులను మరువం

**-అమరుల కుటుంబాలను అక్కున చేర్చుకుంటాం : విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి**





అమర వీరుల స్థూపాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి సబితారెడ్డి, ఎమ్మెల్యేలు



అమరవీరుల కుటుంబ సభ్యులను సన్మానిస్తున్న మంత్రి సబితారెడ్డి

**వికారాబాద్,జూన్ 22, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రం కోసం బలిదానం చేసుకున్న అమరుల త్యాగం సూర్య చంద్రులు ఉన్నంత వరకు మరువమని విద్యాశాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి అన్నారు. గురువారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో తెలంగాణ అమరవీరుల స్థూపాన్ని ఆవిష్కరించి, నివాళులు అర్పించారు. అమరుల కుటుంబ సభ్యులకు మంత్రి సబితా ఇంద్రారెడ్డి స్వయంగా వడ్డించి, వారితో కలిసి భోజనం చేశారు. స్థానిక ఆర్అండ్‌బి అతిథిగృహం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ, దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ముగింపు రోజున అమరవీరులకు నివాళులు అర్పిస్తున్నట్లు తెలిపారు. అమరుల త్యాగం వెల కట్టలేనిదని, ముఖ్యమంత్రి కేసీఆర్ నగరం నడిబొడ్డున అతి పెద్ద అమరుల జ్యోతిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సచివాలయానికి ఎవరు వచ్చి వెళ్ళిన ఒక వైపు బాబా సాహెబ్ అంబెడ్కర్ విగ్రహం, మరో వైపు ఎప్పటికి ఆరని అమరుల జ్యోతి కనిపించేలా సీఎం కేసీఆర్ ఏర్పాటు చేసారని పేర్కొన్నారు. అమరుల ఆశయాల సాధన కోసం కృషి చేస్తామని, దశాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా బరువెక్కిన హృదయాలతో యావత్ తెలంగాణ సమాజం అమరులకు నివాళులు అర్పిస్తుందన్నారు. ఉద్యమ నాయకుడు కేసీఆర్ పిలుపు మేరకు నాడు ఉవ్వెత్తున జరిగిన తెలంగాణ పోరులో పాల్గొన్న ప్రతి ఒక్కరికి మంత్రి అభినందనలు తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో బిడ్డల ు కోల్పోయిన తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల బాధ వర్ణనాతీతమని, వారి రుణం తీర్చలేనిదన్నారు. నాడు స్వర్గీయ ఇంద్రారెడ్డి జై తెలంగాణ అని తన వాహనం మీద రాయించుకొని తిరిగారని, అందరిని ఏకతాటిపైకి తేవటానికి ఎంతగానో కృషి చేశారని గుర్తు చేశారు. రాష్ట్రం సాధించుకున్న తర్వాత నీళ్లు, నిధులు, ఉద్యోగాలు మనకే దక్కుతున్నాయన్నారు. నాడు వికారాబాద్ లో జరిగిన తెలంగాణ ఉద్యమ స్మృతులను మంత్రి గుర్తు చేశారు. బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్, ఇతర జేఏసి నేతల ు మంత్రి అభినందించారు. అమరుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలిచి అక్కున చేర్చుకుంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ సునితారెడ్డి, జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి, ఎమ్మెల్యేలు డాక్టర్ మెతుకు ఆనంద్, కాలే యాదయ్య, పట్నం నరేందర్ రెడ్డి, పైలట్ రోహిత్‌రెడ్డి, కొప్పుల మహేశ్వర రెడ్డి, బీసీ కమిషన్ సభ్యులు ఎన్.శుభప్రద్ పటేల్, జడ్పీ వైస్ చైర్మన్ విజయ్‌కుమార్,మున్సిపల్ చైర్‌పర్సన్ చిగుర్లపల్లి మంజుల, ఎంపీపీ చంద్రకళ తదితరులు పాల్గొన్నారు. అనంతరం అమర వీరుల కుటుంబ సభ్యులను మంత్రి సన్మానించారు.

## లక్ష్మాపూర్ గ్రామంలో కాంగ్రెస్,బిఆర్‌ఎస్ నాయకుల మధ్య వాగ్వాదం



లక్ష్మాపూర్ గ్రామంలో కాంగ్రెస్, బిఆర్‌ఎస్ పార్టీ మధ్య వాగ్వివాదం జరిగిన దృశ్యం

**శామీర్‌పేట, జూన్ 22, ప్రభాతవార్త**

లక్ష్మాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులకు, బిఆర్‌ఎస్ నాయకుల మధ్య వాగ్వివాదం జరిగి కొంత సేపు ఉద్రిక్తత పరిస్థితికి చేరింది. శామీర్‌పేట పోలీసుల జోక్యంతో కొంత సేపటికి పరిస్థితి సద్దుమణిగింది. మూడుచింతలపల్లి మండలంలోని లక్ష్మాపూర్ గ్రామానికి టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి శుక్రవారం కుమ్మరి ఎల్లవ్వ ఇంటి గృహప్రవేశం ప్రారంభం కోసం విచ్చేస్తుండటంతో గ్రామంలో కాంగ్రెస్‌పార్టీ జెండా ఆవిష్కరణ చేయటానికి దిమ్మెను కాంగ్రెస్ నాయకులు నిర్మిస్తుండగ బిఆర్‌ఎస్ నాయకులు, గ్రామ సర్పంచు అనుచరులు అడ్డుకుని నిర్మిస్తున్న దిమ్మెను కూల్చివేయటంతో బిఆర్‌ఎస్ నాయకుల,కాంగ్రెస్ నాయకుల మధ్య వాగ్వివాదం జరిగి ఉద్రిక్తతకు దారి తీసినట్లు స్థానికులు పేర్కొన్నారు. బస్టాప్‌కు అడ్డుగా ఉందని బిఆర్‌ఎస్ నాయకులు గ్రామపంచాయతీ కార్యదర్శికి ఫిర్యాదు చేయటంతో సిబ్బంది విచ్చేసి అడ్డుకుని నిర్మిస్తున్న దిమ్మెను కూల్చివేయటాన్ని కాంగ్రెస్ నాయకులు వారిపై మండి పడ్డారు. ఈ సందర్భంగ కాంగ్రెస్ నాయకులు పలువురు మాట్లాడుతూ బిఆర్‌ఎస్ పార్టీకి ఓ న్యాయం, కాంగ్రెస్ పార్టీకి ఓ న్యాయమా అంటూ విమర్శించారు. బస్టాండ్ అడ్డుగా ఉందని కాంగ్రెస్ నాయకులు నిర్మిస్తున్న దిమ్మెను కూల్చటం, మరీ అదే బస్టాండ్ వద్దనే బిఆర్‌ఎస్ జెండా ఉందని దానిని ఎందుకు తొలగించరని వారు ప్రశ్నించారు. ప్రభుత్వ పాఠశాల పక్కనే కాంగ్రెస్ జెండా దిమ్మెను నిర్మించుకోవాలని సర్పంచు, బిఆర్‌ఎస్ నాయకులు చెప్పటం, అక్కడ కూడ పాఠశాలకు అడ్డుగా ఉంటుందని కాంగ్రెస్ జెండాను ఇక్కడే ఏర్పాటు చేస్తామని లేకుంటే బిఆర్‌ఎస్ జెండాను తొలగించి స్కూల్ పక్కనే నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. ఉంటే బస్టాండ్ వద్దనే రెండు పార్టీల జెండాలు ఉండాలని, లేకుంటే స్కూల్ పక్కనే రెండు పార్టీల జెండాలు ఉండాలని కాంగ్రెస్ నాయకులు పలువురు స్పష్టం చేశారు. రెండు పార్టీల నాయకుల మధ్య మాటల యుద్ధం కొనసాగుతుండటంతో శామీర్‌పేట పోలీసులు జోక్యం చేసుకుని ఇరుపార్టీల వారిని సముదాయించటంతో ఎట్టకేలకువ వివాదం సద్దుమణిగింది. ఎట్టకేలకు కాంగ్రెస్ పార్టీ జెండా దిమ్మె నిర్మాణంను కాంగ్రెస్ నాయకులు ప్రస్తుతానికి వాయిదా వేసుకున్నారు. అయితే గ్రామ ప్రజల ఫిర్యాదు మేరకు గ్రామపంచాయతీ కార్యదర్శి ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ సిబ్బంది బస్టాండ్‌కు అడ్డుగా ఉందని జెండా నిర్మాణాన్ని అడ్డుకుని తొలగించారని, దీనిలో గ్రామ సర్పంచుగా తనకు, బిఆర్‌ఎస్ నాయకులకు సంబంధం లేదని లక్ష్మాపూర్ గ్రామ సర్పంచు సింగం అంజనేయులు పేర్కొన్నారు. మండల వైస్‌ఎంపిపి శ్రీనివాస్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బి.నర్సింలుయాదవ్, మండల పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ బి.జగన్నాథం, మరి కొందరు నాయకులు బిఆర్‌ఎస్ నాయకుల తీరును ఖండించారు.

# అమరుల త్యాగాలు మరువలేనివి

**- అదనపు కలెక్టర్ ప్రతీక్ జైన్**
**- సమీకృత కలెక్టర్ కార్యాలయంలో సంస్మరణ దినోత్సవం**

**రంగారెడ్డిజిల్లా ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 22, (ప్రభాతవార్త) :**

తెలంగాణ ఉద్యమంలో ఆత్మబలిదానాలు చేసుకున్న అమరుల త్యాగాలు స్మరించుకోవడానికే తెలంగాణ సంస్మరణ దినోత్సవం అధికారికంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ ప్రతీక్‌జైన్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్లు ప్రతీక్‌జైన్,, తిరుపతిరావులు ముఖ్యఅతిథులుగా హాజరై అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ప్రతిక్ జైన్ మాట్లాడుతూ.. తెలంగాణ సాధన కోసం త్యాగం చేసిన వారి కుటుంబాలను గౌరవించుకోవడం కోసం కార్యక్రమం చేపట్టామన్నారు. తెలంగాణ ఉద్యమంలో అమరులైన వారికి తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించడం సంపూర్ణత చేకూరిందని అన్నారు. జిల్లాలోని అన్ని స్థానిక సంస్థలు అయిన గ్రామ, మండల, మున్సిపాలిటీ, కార్పోరేషన్ కార్యాలయాల్లో సమావేశాలు నిర్వహించి తెలంగాణ అమరుల త్యాగాలను గుర్తు చేసుకున్నారన్నారు. తెలంగాణ అమర వీరులను కచ్చితంగా స్మరించుకోవాలని వాళ్ల త్యాగాల ఫలితంగానే తెలంగాణ సిద్ధించిందని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా 21 రోజుల పాటు వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధిని ప్రజలకు వివరించామన్నారు. గ్రామ, మండల, జిల్లా స్థాయి అధికారులు దశాబ్ది ఉత్సవాల్లో పాల్గొని విజయవంతం చేసినందుకు వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అమరవీరుల కుటుంబాల త్యాగాలు మరువలేనివన్నారు. తెలంగాణ ఉద్యమంలో అమరులైన వారి కుటుంబాలను ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదుకుంటున్నారని అన్నారు. అదేవిధంగా మరో అదనపు కలెక్టర్ తిరుపతిరావు మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమంలో అమరుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైందని, ప్రభుత్వం ఏర్పడి 9 సంవత్సరాల్లో సాధించిన ప్రగతిని దశాబ్ది ఉత్సవాల్లో వివరించాలని కేసీఆర్ సూచించారన్నారు. అయితే ముగింపు దినోత్సవాన్ని మాత్రం తెలంగాణ సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించాలని నిర్ణయించారన్నారు. తెలంగాణ ఉద్యమం అయిపోయిందనే బాధతో శ్రీకాంతచారి ఆత్మబలిదానం చేసుకున్నారన్నారు. వారిలోటు మరువలేనిదని అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జూన్ 2న జాతీయ జెండా ఆవిష్కరించిన రోజు అమరుల కుటుంబాలను సన్మానించటం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గొప్ప ఆలోచనతో అమరవీరులకు హైదరాబాద్‌లోని సెక్రటేరియల్ ఎదురుగా బ్రహ్మాండమైన స్థూపం నిర్మించడం జరిగిందన్నారు. సెక్రటేరియట్‌లో పనిచేసే అధికారులు, ఉద్యోగులు ఆ స్థూపాన్ని చూస్తూ తెలంగాణ అభివృద్ధి కోసం పనిచేయాలనే తపన ఉంటుందని నిర్మించారన్నారు. కార్యక్రమం అనంతరం తెలంగాణ అమరవీరులైన శ్రీకాంతాచారి, శేఖర్‌రెడ్డి, యాదిరెడ్డి, యాదయ్య, రామశర్మ కుటుంబాలను జిల్లా అదనపు కలెక్టర్లు సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



అమరవీరుల కుటుంబాలను సన్మానిస్తున్న అదనపు కలెక్టర్ ప్రతీక్‌జైన్.

## నైట్ హాల్ట్ బస్సుల రద్దుతో ప్రయాణీకుల ఇక్కట్లు

**-ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తున్న వైనం**
**-బస్సులను పునరుద్ధరణకు ఆయా గ్రామాల ప్రజల డిమాండ్**

**యాచారం, జూన్ 22 ప్రభాతవార్త**

కల్వకుర్తి, ఇబ్రహీంపట్నం డిపోల నుండి నైట్ హాల్ట్ బస్సులు బంద్ బంద్ చేయడంతో గ్రామీణ ప్రాంత ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో ఇబ్రహీంపట్నం ఆర్టీసి డిపో పరిధిలోని మేడిపల్లి, కొత్తపల్లి, అజిలాపురం, తాడిపర్తి, ముద్వేని, మాల్ మరికొన్ని గ్రామాలకు వెళ్లే మార్గంలోని చివరి గ్రామంలో రాత్రి బస చేసి మరుసటి రోజు వేకువజామునే బస్సు తిరుగు ప్రయాణం కావడంతో పల్లె ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉండేది. కరోనా అనంతరం చాలా గ్రామాలకు బస్సులు నడుపుతున్నా రాత్రి బస్సుల రద్దుతో ప్రయాణీకులు ఎంతో ఇబ్బంది పడుతున్నారు. అధికారులు మారుమూల పల్లెలను పట్టించుకోవడం లేదు. ఇప్పటికే చాలా గ్రామాలకు బస్సులు లేక ప్రయాణీకులు ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తు న్నారు. తగినంత ఆదాయం రావడం లేదనే సాకుతో చాలా గ్రామాలకు రద్దు చేసిన బస్సులను తిరిగి పునరుద్ధరించలేదు. రాత్రి పూట నడిపే బస్సులను చాలా వరకు రద్దు చేశారు. వివిధ పనులపై పట్టణ ప్రాంతాలకు వచ్చే గ్రామీణులు ఆలస్యమైనా గతంలో రాత్రికి వచ్చే బస్సులు ఉండడంతో సొంత గ్రామాలకు చేరుకునే వారు. ప్రస్తుతం రాత్రి వేళ బస్సులను రద్దు చేయడంతో సాయంత్రమైతే మళ్లీ బస్సులు లేకపోవడంతో ఆటోలను ఆశ్రయించాల్సి వస్తుంది. రాత్రి సమయంలో ఆటోల్లో అధిక చార్జీలను వసూలు చేస్తుండడంతో పల్లె ప్రజలకు అవస్థలు తప్పడం లేదు. రాత్రి బస్సులు ఉన్నప్పుడు ఉదయం వేకువజామునే బసు సౌకర్యం ఉండడంతో వివిధ పనులపై వెళ్లే వారికి ఎంతో సౌకర్యంగా ఉండేది. రద్దు చేసిన రాత్రి బస్సులను పునరుద్దరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు, ప్రయాణీకులు కోరుతున్నారు.

## అనుమతులు లేకుండా 3800 అడ్మిషన్లు

**-గురునానక్ విద్యాసంస్థ ముందు విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన**
**-కళాశాల లోపలికి వెళ్ళకుండా అడ్డుకున్న పోలీసులు**
**-మద్దతు తెలిపిన ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్**



గురునానక్ కళాశాల ముందు అందోళన చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు మద్దతు తెలుపుతున్న ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్

**ఇబ్రహీంపట్నం, జూన్ 22, ప్రభాతవార్త:**

ఇబ్రహీంపట్నం మండలం పరిధిలోని గురునానక్ విద్యా సంస్థ యూనివర్శిటి అనుమతులు లేకుండా సుమారు 3800 అడ్మిషన్లు తీసుకుంది.ఒక్కో విద్యార్థి నుండి లక్షల రూపాయలు డొనేషన్లు,ఫీజుల రూపంలో వసూల్ చేసింది.కాగా గురువవారం గురునానక్ కళాశాల ముందు విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చేశారు. కళాశాల సెక్యూరిటి గేటుకు తాళం వేసి లోపలికి ఎవ్వరిని రానివ్వకుండా అడ్డుకున్నారు.విద్యార్థులు తాళం పగులగొట్టి లోపలికి వెళ్లడానికి ప్రయత్నించగ పోలీసులు వారిని అడ్డుకున్నారు. అనుమతులు లేకుండా యునివర్శిటి పేరుతో అడ్మిషన్లు ఎలా తీసుకుంటారని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిచారు.అనుమతులు లేకుండా 3800ల ఆడ్మిషన్లు తీసుకొని విద్యార్థులను మోసం చేసిన గురునానక్ కళాశాలపై ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర విద్యాశాఖ మంత్రి మౌనం వీడి స్పందించాలని కోరారు.ఆందోళన తెలుపుతున్న విద్యార్థుల తల్లిదండ్రులకు ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ మద్దతు తెలిపారు.కళాశాల ముందు బైటాయించి విద్యార్థులకు న్యాయం చేయాలని నినాదించారు.బల్మూరి వెంకట్‌ను పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

### మొక్కలు నాటే ప్రక్రియ ప్రారంభించాలి

**జిల్లెడు చౌదరిగూడ, జూన్ 22,(ప్రభాతవార్త):** తెలంగాణకు హారితహారం కార్యక్రమం ద్వార గ్రామాల్లో మొక్కలు నాటే ప్రక్రియలను ప్రారంబించాలని ఏపిఓ ప్రవలిక అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. గ్రామాల్లోని ఉపాధి హామీ కూలీలతో మొక్కలు నాటేందుకు గుంతలు తీయించాలని అన్నారు. గ్రామాలకు ఇచ్చిన లక్ష్యాన్ని బట్టి పనులు చేయాలని తెలిపారు. వర్షాలు కురిసిన వెంటనే మొక్కలు నాటాలని సూచించారు. అలాగె ఉపాధి పనులకు కూలీల సంఖ్య పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్లు లక్ష్మారెడ్డి, వినోద్‌కుమార్, దోవోజి, ఫీల్డ్ అసిస్టేంట్లు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసనలు..ర్యాలీలు

**రంగారెడ్డిజిల్లాప్రతినిధి హైదరాబాద్ జూన్ 22(ప్రభాతవార్త)**

తెలంగాణ వ్యాప్తంగా బిఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన తెలంగాణ దశాబ్ది ఉత్సవాలకు నిరసనగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపు మెరకు రంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రోడ్లపై ర్యాలీలు,నిరసనలు, భైటాయించారు. కొన్ని ప్రాంతాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ దిష్టి బొమ్మను దగ్ధంచేశారు. జిల్లా పరిధిలోని ఇబ్రాహింపట్నం, మహేశ్వరం, షాద్‌నగర్, చేవేళ్ల, రాజేంద్రనగర్,కల్వకుర్తి, ఎల్‌బినగర్ నియోజకవర్గాల్లోని మున్సిపాల్టీలు, పట్టణాలు, ప్రధాన నగరాలు, మండల కేంద్రాల్లో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్నా దశాబ్దిఉత్సవాల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం పార్టీ నాయకులు, ముఖ్యమంత్రి ప్రజలను మరో సారి మాయమాటలతో మోసం చేయడానికి ఈ దశాబ్దిఉత్సవాలకు శ్రీకారం చుట్టారని కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా విమర్శించారు.గత ఎన్నికల్లో కెసిఆర్ చేసిన వాగ్దానాలు అనేక ప్రాంతాల్లో ఇంతవరకు అమలు కావడం లేదని పలువురు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించారు,.గతంలో ఎన్నడు లేని విదంగా జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులతో పాటు కింధి స్థాయి నాయకులు కూడా ఈ కార్యక్రమాలకు తరలి వచ్చారు.ఇబ్రాహింపట్నం నియోజకవర్గం కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రసీనియర్ నాయకులతోపాటు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకుల రమేశ్, మంఖాల దాసు, కరుణాకర్, జడల రవిందర్‌రెడ్డి,మస్కు నర్సింహ్మలు అబెండ్కర్ చౌరస్తాలో కెసిఆర్ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. అనంతరం ప్రజలనుద్దేశించి మాట్లాడారు. షాద్‌నగర్, చౌదరిగొడలో జరిగిన కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర నాయకులు వీర్లపల్లి శంకర్, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ యాదయ్యయాదవ్, టిపిసిసి సభ్యులు బాబర్‌ఖన్, గోపాల్, బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షుడు బాల్‌రాజ్‌గౌడ్‌లు దిష్టి బొమ్మదగ్ధం కార్యక్రమంలో పాల్గొని కెసిఆర్ ప్రజా వ్యతిరేక విధానాలపై విమర్శలు గుప్పించారు.మహేశ్వరం నియోజకర్గం కేంద్రంలో జరిగిన కాంగ్రేస్ పార్టీ నిరసన ర్యాలీలో సీనియర్ కాంగ్రేస్ పార్టీ నాయకుడు దేప బాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ రావాణ సూరినిగా మారి పేద ప్రజల బతుకులతో ఆటలాడుకుంటున్నాడని ఇక కెసిఆర్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని దేప బాస్కర్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేశారు. అనంతరం స్థానిక మహేశ్వరం తశిల్దార్‌కు ప్రభుత్వ విదానాలపై వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర పరిశీలకుడు రవికుమార్, టి పిసిసి కార్యదర్శి అమరేందర్‌రెడ్డి, మాజీ జడ్పిటిసి సభ్యుడు ఎనుగు జంగారెడ్డి, కాంగ్రేస్ పార్టీ నాయకులు జానకిరామ్,కాకి ఈశ్వర్‌ముదిరాజ్ మీర్‌పేట మున్సిపల్ కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడు సామిడి గోపాల్‌రెడ్డి,కందుకూర్ మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడు క్రిష్ణనాయక్ తదితరులు పాల్గొన్నారు.





కాంగ్రెస్ నాయకులను అడ్డుకుంటున్న పోలీసులు

# వార్త వార్తకు 27వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

**టిడిపి మేడ్చల్ నియోజకవర్గ కో ఆర్డినేటర్‌గా సుంకరి వెంకటేష్**

**కీసర,జూన్22,ప్రభాతవార్త:** మేడ్చల్ టిడిపి నియోజకవర్గ టిడిపి కో ఆర్డినేటర్‌గా సుంకరి వెంకటేష్‌ని నియమిస్తూ గురువారం తెలుగుదేశం రాష్ట్ర పార్టీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు.







## ప్రజలకు అందుబాటులో రేషన్ దుకాణం : జడ్పిటిసి మాలతీ క్రిష్ణారెడ్డి


చేవెళ్ల తహసీల్దార్ కార్యాలయం వెనుకాలకు మార్చిన రేషన్ దుకాణంలో బియ్యంను పంపిణీ చేస్తున్న రెవెన్యూ ఇన్స్ పెక్టర్ రాజేష్,డిలర్ వెంకటేష్

**చేవెళ్ల, జూన్ 22, (ప్రభాతవార్త :** ప్రభుత్వం సరఫరా చేసే నిత్యవసర వస్తువులను అందించే రేషన్ దుకాణంను ప్రజలకు అందుబాటులో ఏర్పాటు చేశామని చేవెళ్ల జడ్పిటిసి మర్పల్లి మాలతీ క్రిష్ణారెడ్డి అన్నారు.చేవెళ్ల పాత గ్రామంలోనే మూడు రేషన్ షాపులను కోనసాగుతుండటంతో జర్నలీస్ట్ కాలనీ, హౌసింగ్ బోర్డుకాలనీ, భగత్‌సింగ్‌నగర్ కాలనీ, చంద్రరెడ్డినగర్ కాలనీ, టీచర్స్ కాలనీ, రంగారెడ్డి నగర్ కాలనీ, ఇంద్రారెడ్డినగర్ కాలనీ, సిపిఐ కాలనీ గణేష్ నగర్ కాలనీ, బాలాజీ నగర్ కాలనీల ప్రజలకు రేషన్ బియ్యంను తీసుకోవడం ఇబ్బంది ఉందని, పలు కాలనీల ప్రజలు చేవెళ్ల జడ్పిటిసి మర్పల్లి మాలతీ క్రిష్ణారెడ్డికి తమ సమస్యలను విన్నవించారు. ఇందుకు వెంటనే చేవెళ్ల జడ్పిటిసి మర్పల్లి మాలతీ క్రిష్ణారెడ్డి స్పందించి అన్ని కాలనీల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా రేషన్ షాపును తహసీల్దార్ కార్యాలయం వెనుగ షెట్టర్‌లో గురువారం ఏర్పాటు చేశారు. నూతనంగా ఏర్పాటు చేసిన షాపులో రెవెన్యూ ఇన్స్ పెక్టర్ రాజేష్‌తో కలిసి బియ్యంను అందించారు. ఈ సందర్భంగా చేవెళ్ల జడ్పిటిసి మర్పల్లి మాలతీ క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ నిత్యం ప్రజల సమస్యలను పరిష్కరించడం కోసమే ఉన్నామని, ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలన్నారు. రేషన్ షాపు సమస్య ఉందని తెలిసిన వెంటనే రెవెన్యూ అధికారులతో మాట్లాడి పరిష్కరించామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షుడు ప్రబాకర్, దామరిగిద్ద సర్పంచ్ వెంకటేష్‌గుప్తా, నాయకులు మంగళి యాదగరి, న్యాలట మాజీ ఎంపిటిసి ఎల్లయ్య, సాయి, పోట్ట దయాకర్, ఖలీల్, కటికే రమేష్,బాబు తదితరులు పాల్గోన్నారు.

## ఆధ్యాత్మిక శక్తిని పెంపొందించుకోవాలి : మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి

**షాద్‌నగర్, జూన్ 22, (ప్రభాతవార్త) :** దేవాలయాలు నిర్మించడం ద్వారా ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక చింతన పెరుగుతుందని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి అన్నారు. గురువారం షాద్‌నగర్ పట్టణంలోని టీచర్స్ కాలనీలోని శ్రీ అభయాంజనేయ స్వామి ప్రహరీగోడ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి ముఖ్యఅతిధిగా హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం ఆలయంలో నిర్మాణానికై తన వంతుగా రూ.2లక్షల రూపాయలను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పరమేశ్వరుని కీర్తిని నోరారా వర్ణించడం చేతనూ, వీనులారా వినడం చేతనూ మనము పవిత్రులము అవుతామని, శివుడు సర్వేశ్వరుడనని ఆయన అంతటా నిండి ఉన్నాడని అందుకే దేవాలయాల నిర్మాణం ద్వారా ఆధ్యాత్మిక శక్తిని పెంపొందించుకోవచ్చని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యుడు మల్లేష్, బాస రాజేందర్, కృష్ణారెడ్డి, మనోహార్ రెడ్డి, రాందాస్, రాజుచారి, గోనల శ్రీను, శంకరయ్య, యాదయ్య, హరి, రవి రమేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంఆర్‌సీలో ఔట్‌సోర్సింగ్ 5 ఉద్యోగాలు దరఖాస్తులు

### -ఎదులాబాద్ యూఆర్ఎస్‌లో ఖాళీలు

**ఘట్‌కేసర్, జూన్ 22, ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్‌లోని అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ లో పలు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మేడ్చల్ డీఈఓ విజయకుమారీ ఒక ప్రకటనలో తెలిపారు. ఎదులాబాద్ అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్‌లో ఖాళీగా ఉన్న అకౌంటెంట్ ఉద్యోగానికి బికామ్ డిగ్రీ చేసి ట్యాలీలో అనుభవం ఉండాలని, ఆఫీస్ సబార్డినేట్‌కు పదవతరగతి పూర్తి చేసిఉండాలని, సహాయ వంటమనిషికి పదవతరగతి అర్హత ఉండాలని తెలిపారు. మేడ్చల్ డిఈఓ కార్యాలయంలో ఆఫీస్ సబార్డినేట్, మల్కాజ్‌గిరి ఎంఆర్‌సీలో మెసెంజర్ ఉద్యోగాలకు పదవతరగతి పాసై ఉండాలని ఈనెల 23వ తేదీ లోగా ఆసక్తి కల్గిన వారు డీఈఓ కార్యాలయంలో ధరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు.










## ఉద్యమకారులకు ఘన సన్మానం


ఉద్యమకారులను సన్మానిస్తున్న శ్రీనివాస్ యాదవ్

**తలకొండపల్లి జూన్22,ప్రభాతవార్త :**

మలిదశ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన జర్నలిస్టులను, ఉద్యమకారులకు మాజీ ఎంపిపి సిఎల్ శ్రీనివాస్ యాదవ్ తెలంగాణ శతాబ్ది ఉత్సవాల భాగంగా చివరి రోజైన అమర వీరుల జ్ఞాపకార్థం వెల్జాల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో అమరవీరులకు ఘనంగా నివాళులర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించి తెలంగాణ ఉద్యమంలో ముఖ్యపాత్ర పోషించిన వారిని పూలు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జడ్పి కోఆప్షన్ సభ్యులు మజుఫర్ రహమాన్,కార్యదర్శి శరత్,వెంకట్ రెడ్డి,శంకర్,విష్ణువర్ధన్ ,యాదగిరి, తిరుపతయ్య,చంద్రకుమార్,రాజేందర్,శేఖర్ ,రాజు,బాలరాజ్,నాయకులు అంజిరెడ్డి,దశరథం,సజ్జు పాషా,మల్లేష్,పడకల్ సర్పంచ్ రమేష్,గ్రామస్థులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థి చదువుకు ఉప్పల ట్రస్ట్ చేయూత



**తలకొండపల్లి జూన్22,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పడమటి తండా గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న తాళ్ల గుట్ట తండాకు చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన అనురాధ తల్లి లేకపోవడంతో కొంతకాలంగా 9వ .తరగతి వరకు తాత దగ్గర ఉండి చదువుకుంది.తన తాతకి వయస్సు పైబడడంతో ఆర్థిక సమస్యలతో సతమతం అవుతున్నారు.ఈ విషయాన్ని మాజీ సింగిల్ విండో డైరెక్టర్ పాండు నాయక్ ద్వారా తెలుసుకున్న జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ వెంటనే స్పందించి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రజ్ఞ స్కూల్ చదివించడానికి ప్రజ్ఞా స్కూల్ ప్రిన్సిపాల్‌కు లెటర్ పంపించారు.అదే విధంగా చిట్టి అనే అమ్మాయికి కూడా తల్లిదండ్రులు లేకపోవడంతో ట్రస్ట్ ద్వారా 5వ .తరగతిలో జాయిన్ చేయించారు.ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు గోపాల్ నాయక్,మాడ్గుల మండల సింగిల్ విండో డైరెక్టర్ కొప్పుల జగన్ గౌడ్,రుద్రాక్షల శ్రీను,శేఖర్,తదితరులు పాల్గొన్నారు.










## త్యాగ ధనుల ఫలితమే తెలంగాణ రాష్ట్రం

### -అమరవీరులకు జోహర్లు అర్పించిన జడ్పివైస్ చైర్మన్


ఎంపిడివో కార్యాలయంలో అమరవీరుల స్థూపానికి నివాళులర్పిస్తున్న జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్,ఎంపిపి ఎం.ప్రియాంకలు,తదితరులు

**నందిగామ జూన్22,ప్రభాతవార్త :**

మలిదశ తెలంగాణ రాష్ట్ర సాధన మహోద్యమంలో వీరోచితంగా పోరాడి ప్రాణాలర్పించిన త్యాగధనుల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం వచ్చిందని ,వారి సేవలు చిరస్మరణీయమని జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్ అన్నారు.రాష్ట్ర అవతరణ దినోత్సవంలో భాగంగా గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన దశాబ్ది ముగింపు వేడుకల్లో అమరవీరుల స్థూపానికి పూలు చల్లి జోహర్లు అర్పించారు.తెలంగాణ కోసం ప్రాణాలను పణ్ణంగా పెట్టిన సిఎం కెసిఆర్ రాష్ట్రం సాధించే వరకు పోరాడి రాష్ట్ర సిద్ధింపజేయడం చరిత్రలో సువర్ణ అక్షరాలతో లఖించదగినదన్నారు.అంతకు ముందు అమరవీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి ఎం.ప్రియాంక ,తహసీల్దారు అబ్దుల్ రహమాన్ ఖాన్,ఎంపిడివో బాల్ రెడ్డి,ఎంపిటిసిలు కొమ్ము కృష్ణ,కాట్నలత శ్రీశైలం,హైస్కూల్ హెడ్‌మాస్టార్ ఎవి దీనిష్,కో ఆప్షన్ సభ్యులు ఎండి బెగ్,ఎపిఎం యాదగిరి,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.






